RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 38 పేజీలు: 08 బుధవారం 23 జూలై 2025



# హోంగార్డుల ఆవేదన వినండి

ప్రజా గొంతుక డెస్క్ నెల ముగింపునకు వస్తున్నా రాష్ట్రంలోని హోంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.రాష్ట్రంలోని హోంగార్డు సోదరుల ఆవేదన వినపడడం లేదా అని సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్



నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, రామగుండం, వికారాబాద్ జిల్లాల్లో పని చేస్తున్న హోంగార్డులకు జీతాలు రాలేదన్న అంశాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. నెల మొదలై 22 రోజులు గడుస్తున్నా హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తాం..

## కొత్త పేర్లు కూడా యాడ్ చేస్తం

ప్రజా గొంతుక డెస్క్ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా యాడ్ చేసేందుకు అవకాశం కల్పించామని చెప్పారు. హైదరాబాద్?లో 43 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇంకా లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్?లో ఉన్నాయన్నారు.

# బీసీలను మోసం చేయటమే కాంగ్రెస్ వైఖరి

ప్రజా గొంతుక డెస్క్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మోసపూరిత వైఖరినే అనుసరిస్తుందని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడింది. కులగణన నుండి ప్రారంభించి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న ఆర్డినెన్స్ వరకు అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యంగా ఉందని విమర్శించింది. కులగణన జీవో నుండి గణన ప్రక్రియ వరకు బీసీల సంఖ్యను తగ్గించి చూపడంలో కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు.



# మహాశక్తి పథకాన్ని బంగాళాఖాతంలో కలిపినట్లేన..

ప్రజా గొంతుక డెస్క్ . మహాశక్తి పథకాన్ని పథకాన్ని బంగాళాఖాతంలో కలిపినట్లేనని వైఎస్ షర్మిల చెప్పారు. సూపర్ సిక్స్‌లో ఒక సిక్స్‌కి పంగనామాలు పెట్టినట్లేనని ఎద్దేవా చేశారు. మంచి ముసుగులో




మహిళలను ముంచుతున్నారని, ఆ మధ్య సీఎం చంద్రబాబు గారేమో పథకాన్ని లో కలిపామని,అమలు చేసేశామని అబద్ధాలు చెప్తారని విమర్శించారు వైఎస్ షర్మిల విమర్శించారు.



# కులగణన చరిత్రాత్మకం

ప్రజా గొంతుక డెస్క్ కులగణనను క్యాబినెట్, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమెదించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన దేశంలోనే చరిత్రాత్మకంగా మారిందని ఫేర్కొన్నారు.ఇక్కడి ప్రభుత్వం కులగణన చేసి తర్వాత దేశవ్యాప్తంగా కులగణనపై చర్చ మొదలైందని తెలిపారు. కులగణన అవసరం లేదని కేంద్రంలోని బిజెపి మొదట మాట్లాడిందని.. తెలంగాణ సర్కారు, రాహుల్ గాంధీ ఒత్తిడితోనే జనగణనలో కులగణన చేస్తామని మోదీ ప్రకటించారని అన్నారు



# ఆగస్టు 2న పీఎం కిసాన్ నిధులు జమ

ప్రజా గొంతుక డెస్క్ రైతన్నలకుభారీ గుడ్ న్యూస్. ప్రధానమంత్రి కిసాన్ యోజన నిధుల విడుదల తేదీ దాదాపు ఖరారైంది. దేశంలోని రైతులకు అందించే పీఎం కిసాన్ యోజన 20వ విడత సహాయ నిధులు ఆగస్టు 2న అన్నదాతల అకౌంట్లో జమ కానున్నాయి.

# యూరియా కొరత లేదు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో యూరియా కొరత లేదు ఎవరైనా యూరియా కృత్రిమ కొరత సృష్టించి, రైతులను ప్రలోభాలకు గురిచేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శిక్షణ, గనుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 23 జూలై 2025

# ప్రయాణికులకు శాపంగా మారిన గోతుల రోడ్డు

ప్రజా గొంతుక న్యూస్ జూలై 22/ భద్రాద్రి కొత్తగూడెం




జిల్లాలోని చుంచుపల్లి మండలం, రామవరం గోధుమ వాగుపై నిర్మించిన వంతెన ప్రయాణికులకు నిత్య నరకంగా మారింది. విజయవాడను కొత్తగూడెంతో కలిపే ఈ ప్రధాన రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కానీ ఈ వంతెనపై ఉన్న రహదారి అనేక సంవత్సరాలుగా గుంతలమయమై, చిన్నపాటి వర్షానికే నీటితో నిండిపోయి ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.ఎంతోమంది అధికారులు, మంత్రులు ఈ రహదారి గుండా ప్రయాణిస్తున్నప్పటికీ, వంతెనపై ఉన్న రోడ్డు గుంతలను మరమ్మత్తు చేసేవారు కరువయ్యారు. వర్షం వస్తే ఈ రోడ్డు మరింత ప్రమాదకరంగా మారి, ప్రయాణికులకు నరకం చూపుతోంది.రామవరం వంతెనపై ఉన్న రోడ్డు పూర్తిగా ఛిద్రమైంది. పెద్ద పెద్ద గుంతలు, పగుళ్లతో నిండిపోయి ఉంది. వర్షం పడినప్పుడు ఈ గుంతల్లో నీరు నిలిచి, రోడ్డు ఎక్కడుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, బస్సులు, లారీలు అని తేడా లేకుండా ప్రతి వాహనదారులు ఈ గుంతల్లో పడి ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ రోడ్డు మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఇప్పటికే ఈ రోడ్డు వల్ల అనేక చిన్నపాటి ప్రమాదాలు జరిగాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు"ప్రతిరోజు ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే భయంగా ఉంటుంది. చిన్నపాటి వర్షం పడినా, గుంతల్లో నీరు నిండి రోడ్డు కనిపించదు. మా వాహనాలు పడిపోకుండా జాగ్రత్తగా వెళ్లాల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డును బాగు చేయాలి" ప్రయాణికులు కోరుకుంటున్నారు "నెలనెలా పన్నులు కడుతున్నాం. కానీ కనీసం రోడ్లు బాగు చేయాలని అడిగితే పట్టించుకునే నాథుడే లేడు.ఈ రహదారి గుండానే ఎంతోమంది ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు రాకపోకలు సాగిస్తుంటారు. అయినప్పటికీ ఈ వంతెనపై రోడ్డు దుస్థితిని ఎందుకు పట్టించుకోవడం లేదు? ప్రజలు పడుతున్న ఇబ్బందులు వారికి కనిపించడం లేదా? ఎప్పుడో ఒకప్పుడు ఈ గుంతలు ప్రాణాలు తీసే స్థాయికి చేరుకునే ముందు అధికారులు స్పందిస్తారా? రామవరంలో ఛిద్రమైన ఈ వంతెన రోడ్డు ఎప్పుడు బాగుపడేను? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



# బి ఆర్ఎస్ మండల యూత్ కమిటీ నాయకులకు గ్రామ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట  బి ఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గురిజాల గ్రామం నుండి ఎన్నికైన మాజీ ఉప సర్పంచ్ మంచిక హరీష్ గారికి,అధికార ప్రతినిధి గా ఎన్నికైన బుస శ్రీశైలం కి,యూత్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సంగెం శ్రీకాంత్ గారికి మరియు యూత్ ఉప అధ్యక్షుని గా ఎన్నికైన గజ్జి శ్రీరాం గార్లకు గురిజాల గ్రామ బి ఆర్ ఎస్ కమిటీ ఆద్వర్యం లో ఘనంగా సన్మానం చేశారు



## రావి నారాయణ రెడ్డి నగర్,గాలిపోచమ్మ

# బోనాలపండుగలోమాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్, రావి నారాయణ రెడ్డి నగర్, గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గాలిపోచమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకుల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు.గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో సత్కారించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి  ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారుకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిఎచ్ బుచ్చిరెడ్డి,నర్సింహా, డాన్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జి.వి రమేష్, శివ, సి. శంకర్, ఎస్. ఎల్లయ్య, లక్ష్మయ్య, పద్మా, అంజమ్మ, యం.లక్ష్మిలతో పాటు గాలిపోచమ్మ బస్తీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై వృద్ధుడు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కి మెన్ సమాచారంతో తక్షణం స్పందించిన రైల్వే ఎస్ఎస్ సుధీర్, జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డిలి అతి కష్టంతో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలింపు.అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగింతమధిర పట్టణంలో రైల్వే స్టేషన్ నుండి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో రైలు పట్టాల వద్ద నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గొల్ల భూమయ్య 80 మానసిక స్థితి సరిగా లేక పట్టాల మధ్య  చెట్ల లో ఉండగా.మధిర రైల్వే ఎస్ఎస్ సుధీర్ మధిర జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ సోపర్ల వేణుగోపాలరెడ్డికి తెలియజేయగా వెంటనే ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ సుదర్శన్ కిరణ్  హెూంగార్డు వెంకన్న ల సహకారంతో వృద్ధుడిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం లో ఆశ్రయం కల్పించారు. సదరు వృద్ధుడి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకుతెలియజేయగా కామారెడ్డి నుండి కుమారులు హుటాహుటిన బయలుదేరి తమ తండ్రిని స్వగ్రామానికి తీసుకువెళ్లారు.అతి కష్టం మీద మూడు కిలోమీటర్లు నుండి వర్షంలో సదరు వృద్ధుడిని తీసుకొని వచ్చిన  ఆర్కే ఫౌండేషన్ వారికి రైల్వే సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.







# "అడ్డొస్తే చంపేస్తా!"

దూసకల్ మాజీ సర్పంచ్ బెదిరింపులపై గౌడ సంఘం ఆగ్రహం శాశ్వత సమాధుల ధ్వంసం, తూము కాలువ, ఈత చెట్ల నాశనం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పెద్ద ఎత్తున ఫిర్యాదు షాద్‌నగర్, జూలై 21 (ప్రజా గొంతుక):

దూసకల్ గ్రామంలో గౌడ కులస్థుల పూర్వీకుల సమాధులను ధ్వంసం చేయడమే కాకుండా, తూము కాలువను పాడుచేసి ఈత చెట్లను నాశనం చేశారని ఆరోపణలతో గ్రామ మాజీ సర్పంచ్‌పై స్థానిక గౌడ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. "ఎవరైనా అడ్డొస్తే చంపేస్తా" అంటూ దౌర్జన్యంగా బెదిరింపులకు దిగుతున్నారని పేర్కొన్నారు.ఫిర్యాదు వివరాల ప్రకారం, దూసకల్ గ్రామంలోని సర్వే నెం. 81లో గౌడ సంఘానికి చెందిన ఎనిమిది గుంటల స్థలంలో అనేక ఏళ్ల నాటి పూర్వీకుల సమాధులు ఉన్నాయి. ఇదే స్థలంలో తూము కాలువ, ఈత చెట్లు కూడా ఉన్నాయి. అయితే ఈనెల 16వ తేదీన మాజీ సర్పంచ్ ఉద్దేశపూర్వకంగా ఈ సమాధులను ధ్వంసం చేసి, చెట్లను నరికి, కాలువను చెదపరిచి తన పొలంలో కలుపుకున్నాడని ఫిర్యాదులో తెలిపారు.వివరణ ఇచ్చేందుకు వెళ్లిన గ్రామ పెద్దలను కూడా బెదిరింపు: ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ పెద్దలు సత్యనారాయణ గౌడ్, అల్వాల దశరథ్ గౌడ్, అల్వాల కుమార్ గౌడ్ తదితరుల్‌ను ప్రశ్నించగా, "ఎవరు ఏమి చేసుకుంటారో చేసుకోండి, నాకు అడ్డొస్తే చంపేస్తా" అంటూ తీవ్రంగా బెదిరించినట్టు ఫిర్యాదులో వివరించారు.బాధితుల తపన న్యాయం కావాలంటూ పిలుపు..ఈ ఘటనపై న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కి వెళ్లిన వారు సత్యనారాయణ గౌడ్, రామస్వామి గౌడ్, గడిగే ఆంజనేయులు గౌడ్, అల్వాల కుమార్ గౌడ్, బూర్గుల బాలయ్య గౌడ్, ఈదులపల్లి శ్రీకాంత్ గౌడ్, అంజయ్య గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఫిర్యాదుల ప్రతులను మీడియా ప్రతినిధులకు స్వయంగా అందజేశారు.ఇది కేవలం భూమి సమస్య కాదు మా ముత్తాతల పుణ్యస్థలాలపై దాడి. న్యాయం జరగాలి, మాకు రక్షణ కావాలి" అని వారు విజ్ఞప్తి చేశారు





# సిపిఎం మునుగోడు నియోజకవర్గ స్థాయిరాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): ఈనెల 25న మర్రిగూడ మండల కేంద్రంలో జరిగే మునుగోడు నియోజకవర్గ స్థాయి సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మోగదాల వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. ధరణికి బదులు భూభారతి ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, భూభారతి ద్వారా రైతుల భూముల సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పిన, వాస్తవానికి ఎక్కడ కూడా పరిష్కారం కాలేదు అన్నారు. భూ సమస్యల పరిష్కారం నమ్మకం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు పెన్షన్లు ఇవ్వకుండా కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడం ఆందోళనకరమన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ పిట్టల రవి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ క్లాసులు బోధిస్తారని ఆయన తెలిపారు. ఈ క్లాసులకు మండల కమిటీ సభ్యులు,శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 50% సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలని మంచిర్యాల జిల్లాలో  లక్ష సంతకాల సేకరణ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్  మంచిర్యాల జిల్లా హాజీపూర్ మంగళవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర బిసి రిజర్వేషన్ లకై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లాలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినారు భారత రాజ్యాంగాన్ని సవరించి 10% రిజర్వేషన్లు కల్పించారు బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభలలో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలలో ఇప్పటికీ అనేకసార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయి ఒక్కసారి బిసి రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం గత 40 సంవత్సరాలుగా మా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ మా న్యాయమైన డిమాండ్లు కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతుంది అది అగ్రకులాలకు రిజర్వేషన్లకు ఐదు రోజుల్లోనే రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లు కల్పించారు కేంద్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తుంటే సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్లు పెంచరాదు అని చెప్పి దాని సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపిస్తుంది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు 50% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నాం లేని పక్షంలో దశలవారీగా ఆందోళన రాష్ట్రమంతా నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజేల్లి వెంకటయ్య శాఖపురి భీమ్సేన్ షేక్ సల్మాన్  నితీష్ లక్ష్మణ్  తదితరులు పాల్గొన్నారు





# వైన్ షాపు దగ్గర మందుబాబు వీరంగం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంటలో మందు బాబు వీరంగం సృష్టించాడు. మద్యం దుకాణంలో అడిగిన బ్రాండ్ ఇవ్వలేదని పెట్రోల్ బాటిల్‌తో హల్చల్, చేశాడు. షాప్ నిర్వాహకులపై పెట్రోల్ పోస్తానని బెదిరింపులకు దిగాడు.దీంతో అతన్ని పట్టుకున్న షాప్ సిబ్బంది తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు.షాప్ నిర్వహకుల ఫిర్యాదుతో అతనిపై పోలీసులు హత్యయత్నం కేసు నమోదు చేయడంతో విషయం చర్చనీయాంశంగా మారింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంటలో ఓ మద్యం ప్రియుడు వీరంగం సృష్టించాడు. తాను అడిగిన బ్రాండ్ దుకాణంలో లేదని చెప్పడంతో మందుబాబు ఆగ్రహంతో షాపు ఉన్న వారితో గొడవకు దిగాడు, బెల్ట్ షాపుల్లో విరివిగా దొరికే బ్రాండ్స్ దుకాణంలో ఉండక పోవడం ఏంటని ప్రశ్నించాడు. అంతటితో ఆగకుండా తన బ్రాండే లేదంటారా అనే కోపంతో పూటుగా మద్యం సేవించి పెట్రోల్ బాటిల్‌తో మద్యం దుకాణం వద్దకు వచ్చాడు. నేరుగా దుకాణంలోకి వెళ్లి తనకు కావాల్సిన మందు ఇస్తారా..లేదా పెట్రోపోయాలా అని షాప్ నిర్వాహకులను పెట్రోల్ పోసే ప్రయత్నం చేశాడు. దీంతో ఆగ్రహించిన యజమాని అతన్ని పట్టుకొవాలని తన సిబ్బందికి తెలిపాడు. షాప్ సిబ్బంది వెంటనే అతన్ని పట్టుకొని కొట్టారు.ఆ తర్వాత మద్యం మత్తులో ఉన్న దుర్గారావును స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. దుర్గారావు చేసిన వ్యవహారాన్ని పోలీసులకు వివరించారు. అయితే పోలీసులు కూడా ఎక్కడ తగ్గేదిలేదు అన్నట్లుగా వ్యవహరించారు. మద్యం మత్తులో ఉన్న వ్యక్తి చేసిన తప్పుకు అతనిపై కేసు పెట్టారు. మాములు పెట్టి కేసు కాకుండా ఏకంగా అతను హత్యాయత్నం చేశాడంటూ కేసు నమోదు చేసి.దుర్గారావును రిమాండ్‌కు తరలించారు. తప్పతాగి మందు బాబు చేసిన వీరంగానికి అశ్వాపురం పోలీసులు ఏకంగా అతనిపై హత్యాయత్నం కేసు పెట్టడంతో ఈ విషయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశం అయ్యింది.

# తెలంగాణ హైవే రహదారుల విస్తరణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 1,123 కిలోమీటర్ల హైవేలు నాలుగు వరుసలుగా విస్తరణ2028 నాటికి పూర్తి కానున్న 15 హైవే ప్రాజెక్టులుభూసేకరణ, పర్యావరణ అనుమతులలో రాష్ట్ర బాధ్యతలురహదారుల విస్తరణతో రియల్ ఎస్టేట్ ధరలకు రెక్కలు తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో పెద్ద ప్యాకేజీని ప్రకటించింది. దేశవ్యాప్తంగా రవాణా మౌలిక సదుపాయాల మెరుగుదలకు నడుం బిగించిన కేంద్రం, తెలంగాణలోని 15 జాతీయ రహదారులను నాలుగు వరుసలుగా విస్తరించేందుకు రూ.33,690 కోట్ల భారీ బడ్జెట్‌ను మంజూరు చేసింది. ఈ విస్తరణ 1,123 కిలోమీటర్ల మేర ఉండనుంది. ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న ఈ రహదారులు నాలుగు వరుసలుగా మారితే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గి రవాణా వేగం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2028 నాటికి ఈ విస్తరణ పనులు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను ఇతర రాష్ట్రాలతో కలుపుతూ, దక్షిణ భారత దేశానికి వ్యూహాత్మక అనుసంధానం కల్పించడం ఈ ప్రాజెక్ట్ వెనుక ప్రధాన ఉద్దేశం. తెలంగాణ మీదుగా అంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ మరియు ఒడిశా రాష్ట్రాలకు వెళ్లే రహదారులను విస్తరించడం ద్వారా వాణిజ్య రవాణా సౌకర్యం పెరుగుతుంది. పర్యాటక రంగం, పారిశ్రామిక అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని నిపుణులు భావిస్తున్నారు.ఈ ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణ, అటవీ అనుమతులు, పర్యావరణ క్లియరెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలి. ఇప్పటికే రహదారి పక్కన ఉన్న భూములపై ఈ ప్రాజెక్టు ప్రభావం ఉండటంతో పరిహారం, పునరావాసం వంటి అంశాలు ముందుకు వస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్‌తో రియల్ ఎస్టేట్ ధరలు పెరిగే అవకాశం ఉన్నందున భూసేకరణలో వివాదాలు ఎదురయ్యే అవకాశముంది.ఈ విస్తరణ ప్రాజెక్టుల్లో అతిపెద్దదిఎన్.హెచ్-167. జడ్చర్ల నుంచి కోదాడ వరకు 219 కిలోమీటర్ల ఈ మార్గం నాలుగు వరుసలుగా మారనుంది. కల్వకుర్తి, మల్లేపల్లి, హాలియా, అలీనగర్, మిర్యాలగూడ మీదుగా ఈ రహదారి సాగుతుంది. ప్రస్తుతం ఈ మార్గం రెండు వరుసలుగా ఉండటంతో వాహన రద్దీ ఎక్కువగా ఉంటుంది. నాలుగు వరుసలుగా విస్తరించటం వలన ప్రయాణ సమయం 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈ హైవేల విస్తరణతో రియల్ ఎస్టేట్ రంగం మరింత ఉత్సాహాన్ని పొందుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. రహదారుల అభివృద్ధి ప్రాంతాల్లో భూముల ధరలు 30-40 శాతం పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పట్టణాలు, గ్రామాల మధ్య వేగవంతమైన కనెక్టివిటీతో కొత్త పారిశ్రామిక పార్కులు, గోదాములు, వాణిజ్య సముదాయాలు స్థాపించబడే అవకాశం ఉంది.ఈ ప్రాజెక్టుల్లో బోధన్-నిజామాబాద్ సెక్షన్‌లోని ఎన్.హెచ్-63లో 36 కిలోమీటర్ల విస్తరణ, హైదరాబాద్-భూపాలపట్నం మార్గంలోని ఎన్ హెచ్.163లో 26 కిలోమీటర్ల విస్తరణ, విజయవాడ-జగదల్‌పూర్ మార్గంలోని ఎన్.హెచ్-30లో 100 కిలోమీటర్ల విస్తరణతో పాటు కొత్తగూడెం, పాల్వంచ బైపాస్‌ల అభివృద్ధి జరుగుతుంది. అలాగే మెదక్ సెక్షన్ వరకు ఓ ఆర్ ఆర్ నుంచి ఎన్.హెచ్-765%ఈ%లో 63 కిలోమీటర్ల విస్తరణ, పరకాల-భూపాలపల్లి బైపాస్‌లోని ఎన్.హెచ్ -353%జ%లో 61 కిలోమీటర్ల విస్తరణ కూడా ఉంటుంది.దేశవ్యాప్తంగా 10,000 కిలోమీటర్ల రహదారులను నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాత టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని సమాచారం. ట్రాఫిక్ వాల్యూమ్ ఆధారంగా టోల్ రుసుములు నిర్ణయించబడతాయి.



## హత్యాయత్నం బాధాకరం రాజకీయాలను వ్యక్తిగతంగా చూడరాదు

మాజీ జెడ్పిటిసి దంపతుల పరామర్శ షాద్‌నగర్/ఫరూక్‌నగర్, జూలై 22 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డిపై ఇటీవల జరిగిన హత్యాయత్నం ఘటనపై రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు, జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, భర్త శ్రవణ్ రెడ్డితో కలిసి రవీందర్ రెడ్డిని ఆయన స్వగృహంలో పరామర్శించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన విశాల, “రాజకీయాలను మన వ్యక్తిగత విరోధాలుగా మార్చకూడదు. ఎన్నికల సమయంలో విభేదాలు సహజం. కానీ ఎన్నికల తర్వాత అందరం కలసి ప్రజల అభివృద్ధికి పనిచేయాల్సిన బాధ్యత ఉంది. రాజకీయంగా ఎదుర్కోలేక హత్యాయత్నాలకు పాల్పడటం అర్థరహితమైంది, అమానుషం,” అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి సంఘటనలు సమాజాన్ని వెనక్కి తీయనున్నాయని పేర్కొన్నారు. ఈ దాడి వెనుక ఉన్న కుట్రదారుల్ని పోలీసులు త్వరగా గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరగాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రవీందర్ రెడ్డి పక్షాన ఉందని వెల్లడించారు.



## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా రాయికల్ ఇంద్రనగర్ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 40 మంది విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది విక్రమ్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమం అదృష్టంగా భావిస్తున్నాను అన్నాడు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, సతీష్ ట్రస్టు సభ్యులు మల్లేష్, ప్రవీణ్ పాల్గొనడం జరిగింది


## మంచిర్యాల పట్టణంలో దాశరథి కృష్ణమాచార్య గారి100వ జయంతి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణంలో మంగళవారం డిహెచ్పిఎస్ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య 100వ జయంతి వేడుకలు ఘనంగా దళిత హక్కుల పోరాట సమితి నిర్వహించినారు ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ జులై 22 1925న జన్మించారు ఆయన తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేశారు తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్ని ధారగా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య దాశరధిగా ఆయన సుప్రసిద్ధుడు పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి చిరస్మరణీయుడు నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి అప్పటి ఉద్యమానికి ప్రేరణ అందిస్తున్న కవి దాశరథి నిజాం పాలనలో రకరకాల హింసల అనుభవిస్తున్న తెలంగాణను చూసి చలించిపోయాడు పీడిత ప్రజల గొంతుకగా మారాడు నాటి తెలంగాణ సాయుధ పోరాటానికి తన రచనల ద్వారా ఊపిరి పోశాడు ఆయన రచనలు కేవలం సాహిత్యం రచనలుగానే కాక ఒక ఉద్యమ స్ఫూర్తిగా మారాయి నా తెలంగాణ కోటి రతనాల వీణ అనే పద్యం తెలంగాణ గడ్డమీద గొప్పతనాన్ని ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పింది ఈ పద్యం తెలంగాణ ఉద్యమకారులకు ఒక గీతంలో మారింది తర్వాత క్రమంలో సినీ గేయ రచయితగా సినిమాల్లో చేరి 600 పాటలు రాశారు దాశరథి కృష్ణమాచార్య గారి గురించి ఎంత చెప్పినా తక్కువే దాశరథి గారు 1987 నవంబర్ 5న మరణించారు అయినప్పటికీ ఆయన రచనలు ఆయన స్ఫూర్తి తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి ఆయన రచనలు ఈరోజు కూడా తెలంగాణ సాహిత్యంలో ఉద్యమ చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా కొనసాగుతున్నాయి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆయన రచనలు మరింత ఆదరణ పొందాయి ఆయన వారసత్వాన్ని కొనసాగించాలంటే మన హక్కుల కోసం నిరంతరం పోరాడాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య ప్రచారక్ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి సత్యనారాయణ మొగిలి లక్ష్మణ్, రామ సాగర్, మాడిశెట్టి స్వామి, మామిడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాల సహారా కార్యాలయం ముందు . డిపాజిట్లు చెల్లించాలని బాధితుల ఆందోళనకు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సహారా ఇండియా కార్యాలయం ముందు మంగళవారం ప్లే కార్డ్స్ పట్టుకొని డిపాజిట్ దారులు ఆందోళన చేపట్టారు.. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ సింగరేణి విశ్రాంత కార్మికులు ,




వృద్ధులు , వితంతువులు, వికలాంగులు , సీనియర్ సిటిజన్స్ , మరియు అసంఘటిత రంగంలో పనిచేసే కూలీలు తమ రక్తాన్ని చెమటగా మార్చి పైసా పైసా కూడబెట్టిన లక్షలాది రూపాయల డబ్బులను భవిషత్తులో తమ కూతుర్ల పెళ్లిలకు , కొడుకుల చదువులకు , చిన్న ఇల్లు కట్టుకోవడానికి ఆసరా గా ఉంటాయనే ఉద్దేశం తో సహారా ఇండియా లో డిపాజిట్ చేసినామని , డిపాజిట్ చేసిన పాలిసీలు మెచ్యూరిటీ పూర్తి అయ్యి ఏండ్ల కేండ్లు గడుస్తున్న మా చెప్పులు అరిగేలా సహారా ఆఫీస్ ల పొంట తిరిగిన మా యొక్క డిపాజిట్ డబ్బులను చెల్లించక పోవడం పట్ల తీవ్ర ఆవేదన తో ఈరోజు కార్యాలయం ముందు ఆందోళనకు దిగడం జరిగినదని మా యొక్క డిపాజిట్ లను వెంటనే చెల్లించని యెడల మా యొక్క కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలు చేసుకునుడే శరణ్యం అని బాధితులు ఆందోళన వ్యక్తం చేసినారు .సహారా బాధితులను సమస్యల పై స్థానిక ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీలు స్పందించి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని కోరినారు . ఈ సందర్భంగా సహారా కార్యాలయం లోని సిబ్బందికి సహారా ఇండియా పాలిసీలు మెచ్యూరిటీ పూర్తి అయిన కతా దారులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా కృషి చేయాలని లేని ఎడల సహారా ఇండియా ఆఫీస్ ల ముందు శాంతి యుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం అని తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో సహారా బాధితుల సంఘం నాయకుడు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సహారా బాధితులు దండు రాజమౌళి , జి.ప్రభాకర్ , ఎం.కాంతయ్య , పి. చంద్రకాంత్ , ఎస్. భీమేష్ , బాలు తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థి సంఘాల బంద్‌కు డివైఎఫ్ఐ మద్దతు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్థం సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్‌కు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ కొనసాగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు అనేక ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఇది సాధ్యపడలేదని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని కోరారు. మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ పరిపాలనలో గందరగోళం నెలకొందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ జాప్యం వల్ల ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు ఉచిత పాస్‌లు మంజూరు చేయాలని కోరారు. నేడు నిర్వహించనున్న బంద్‌ను విద్యార్థులు పెద్దఎత్తున విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్, ఉపాధ్యక్షులు మహేష్, సాయి, కార్యదర్శి రంజిత్ కుమార్, నాయకులు రాము, గణేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుప్పాల భాగ్యలక్ష్మి,(భాగ్య ) పుట్టినరోజు సందర్భంగా వారి అన్నయ్య సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన వారి అన్నయ్య కి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు భాగ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి







RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 23 జూలై 2025



## ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ రాజశేఖర్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బోనాల పండుగ సందర్బంగా సాయి నగర్ లోని వివిధ అమ్మవారి దేవాలయాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోకున్నానన్న నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, ప్రవీణ్, నీలేంధర్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎమ్ పార్టీ ఆధ్వర్యంలో కేరళ మాజీ సీఎం కామ్రేడ్ అచ్యుతనందన్‌కీ నివాళ్లు

ప్రజా గొంతుక కూకట్పల్లి కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండలం లోని దిల్ కుష్ నగర్ బస్తీ లో కామ్రేడ్ అచ్యుతనందన్ కీ నివాళులు అర్పించిన సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యులు. ఏ.విజయ నివాళులు అర్పిస్తూ ఆమె మాట్లాడుతూ... దేశం లో పేద ప్రజల కోసం 17సంవత్సరాల వయసులోనే ప్రజా పోరాటాలలో కీ వచ్చిన మహా మనిషి కామ్రేడ్ అచ్యుతనందన్ కేరళ రాష్టానికి ముఖ్యమంత్రి గా ఉంటూ పేద ప్రజలకు అనుకూలమైన సంస్కరణ లు తీసుకువచ్చాడన్నారు. ఏడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన మహానాయకుడు చిన్న కార్యకర్త నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవులకు ఎదిగిన నాయకులు అయన 101సం. లు జీవితంలో అతని జీవితం మొత్తం చనిపోయేవరకు ఎర్ర జెండా కోసం నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో అంజలీ, బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కబ్జాకు గురైన భూమిని దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించాలి

తహసీల్దార్ కు వినతి పత్రం అందచేసిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రజా గొంతుక //హత్నూర జులై22// కబ్జాకు గురైన భూమిని దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించాలని మంగళ వారం హత్నూరీర తహసీల్దార్ పర్వీన్ షేక్ కు సాదుల్ల నగర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మెమొరాండం అందచేశారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని తుర్కల ఖానాపూర్ శివారులోని లోని రెండు ఎకరాల 22 గుంటల భూమి కబ్జాకు గురైంది.అట్టి భూమిని గత ప్రభుత్వ అయాం లో దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించడం జరిగిందని వారు పేర్కొన్నారు .2022 సంవత్సరంలో కూడా ఈ విషయం పై కలెక్ట కు పిర్యాదు చేయగాభూమిని సర్వే చేయించారని గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సభ్యులు తెలిపారు. కాగా అధికారులు బదిలీ పై వెళ్ళడం వల్ల అది అలానే ఉండిపోయిందని, ఇప్పటికైనా తహసీల్దార్ సంబంధిత అధికారులు స్పందించి కబ్జాకు గురైన భూమిని దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించాలని తహసీల్దార్ పర్వీన్ షేక్ ను కోరినట్లు వారు తెలిపారు. విషయం పై పూర్తి వివరాలు తెలుసుకొని మీకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎన్ .మనోహర్,శేఖర్,భాస్కర్,కే. రమేష్, ఏ.మల్లేశం, ఎం.దేవదాస్, ఎ.యాదగిరి,కు.రమేష్,కే.కృష్ణ,బి.పాపయ్య,%చీ%. కృష్ణ,%+%.మాణిక్యం,ఏం.వెంకటేష్, డి.మల్లేశం, బి. బాలామని,తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా దాశరథి కృష్ణమాచార్య 100వ జయంతి

గండీడ్ జులై 22 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో దాశరథి కృష్ణమాచార్య జయంతి ఘనంగా నిర్వహించారు. దాశరథి కృష్ణమాచార్య ఉమ్మడి వరంగల్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో 1925 సంవత్సరం జులై 22న జన్మించారు. ఇతను ఉపాధ్యాయుడిగా కెరీర్ ను ప్రారంభించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. రచయితగా కవిగా సమాజాన్ని మేల్కొల్పారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణ ఇంకా నిజం పాలనలో నరకం అనుభవించడాన్ని చూస్తూ భరించలేక తన అక్షరాలతో పోరు ప్రారంభించాడు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆయన రచనలు ఎందన్నో ఆలోచింపజేశాయి. నిజం ను ధిక్కరించినందుకు జైలు జీవితాన్ని కూడా గడిపాడు. అయినా కూడా తన దిక్కర స్వరం ఆపలేదు. జైలు గోడల పైనే తను రచనలు చేశారు. నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ అందించిన ప్రసిద్ధ కవి ఇతను 1987 నవంబర్ ఐదు తారీకు రోజు తుది శ్వాస విడిచారు. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి.మల్లేష్, కె.వెంకటయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో...





–జిల్లా కలెక్టర్లు బియ్యం సంతోష్ కుమార్ కీలకంగా వ్యవహ రించాలని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 22 (ప్రజా గొంతుక ): ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవా లని రాష్ట్ర మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి కొండా సురేఖ, శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లనుఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయదానికి అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఇబ్బంది కలగకుండా పూర్తి చర్యలు చేపడుతున్నామన్నారు. భూభారతిలో నమోదైన దరఖాస్తులను నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ దీప్తి కలెక్టర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అవస్తవాలు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి (8వ తరగతి) జ్వరంతో, బి. రేవతి (6వ తరగతి) టాన్సిలైటిస్ తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వీరితోపాటు మరి కొంత మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగా కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న వైద్య సేవలను ఎ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, ఆర్. ఎం. ఓ. శ్రీధర్, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఆరె కటికలు ఛత్రపతి వారసులు

ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేటలో దుర్గాభవాని ఆరె కటిక మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆరె కటికల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఆరె కటికలు ఛత్రపతి శివాజీ వారసులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సంఘం ప్రతినెల పొదుపు చేస్తూ ఆర్థికంగా పరస్పరం సహాయ సహకారాలు చేసుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడాన్ని అభినందించారు. ఆరె కటికలు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చదువులో పిల్లలను ప్రోత్సహించాలన్నా, రేషన్ కార్డులు,ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అంతేగాక, వచ్చే నెలలో అచ్చంపేట ప్రభుత్వ దవాఖానలో ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించనున్నదని, అవసరమైనవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా కటిక ఫెడరేషన్ కార్యదర్శి మండికారి బాలాజీ మాట్లాడుతూ, ఆరె కటికలు ఇంకా సామాజికంగా వెనుకబడ్డ వారిగా ఉండటాన్ని పేర్కొన్నారు. వారికి అన్ని విధాలుగా మద్దతు ఇవ్వాలని, రాజకీయంగా తగిన గుర్తింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో శివసేన రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ, దుర్గాభవాని మహిళా సంఘం అధ్యక్షులు మండికారి లక్ష్మీబాయి, కార్యదర్శి దండేటికర్ సక్కుబాయి, ఇతర మహిళా నాయకులు లష్కర్ భవానిబాయి, మండికారి ఝాన్సీ, ఆరె కటిక సంఘం అధ్యక్షుడు మండికారి లక్ష్మణ్ జీ, ఉపాధ్యక్షులు జాంగీర్, శివాజీ, తాలూకా నాయకులు జమాలపూర్ లక్ష్మణ్ జీ, జాజాల వీరనాగమ్మ తల్లి దేవాలయ అధ్యక్షుడు మంగళగిరి నరేందర్, మార్కెట్ అధ్యక్షుడు లింగకారి ఖాజా, యువజన సంఘాల నాయకులు శంకర్ జీ, లింగకారి మల్లాజీ తదితరులు పాల్గొన్నారు.



## కే టి దొడ్డి మండలం విద్య అధికారి వెంకటేశ్వరరావు...

కేజీబీవీ కే టీ దొడ్డి పాఠశాలను సందర్శించారు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 22 (ప్రజా గొంతుక): ఇంటర్ విద్యార్థులతో సమావేశమై విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని వంట ఏజెన్సీ వారికి చెప్పడం జరిగింద.ఎంపీపీ ఎస్ నందిని పాఠశాలను సందర్శించడం జరిగిందిఎంఈఓ గారు ఐదవ తరగతి మోడల్ లెసన్ అబ్జర్వేషన్ చేయడం జరిగింది.ఉపాధ్యాయులు సమయం పాలన పాటించాలి మరియు టి ఎల్ ఎం ఉపయోగిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధించాలి. అలాగేడీఎస్సీ ఎఫ్ ఆర్ ఎస్ ఆన్లైన్లో ప్రతి విద్యార్థికి అటెండెన్స్ తప్పకుండా వేయాలి అని ఆయన అన్నారు. ఎంఈఓ గారి వెంట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎన్ విజయభాస్కర్ సార్ గారు, కేజీబీవీ ఎస్ఓ పద్మ మేడం గారు, సి ఆర్ పి శివరాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భార్య భర్తల మధ్య గొడవలు ఇద్దరు పిల్లల తండ్రి ఆత్మహత్య.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం ని కమ్మగూడ గ్రామం పంచాయతీలోని తండాకు చెందిన కారంటో తూ బిక్కు (27 )అలియాస్ అనిల్ నాయక్ మంగళవారం ఉదయం గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇటీవల కాలంలో భార్యాభర్తలు తరచూ ఘర్షణ పడుతుండే వారిని ,ఇరుగుపొరుగువారు చెప్పడం జరిగింది. మృతుడు అనిల్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. అనిల్ మృతి పై ఫిర్యాదు రాలేదని ఫిర్యాదు వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలియజేస్తామని మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఏడాదిన్నర తరువాత ప్రజల ఆరోగ్యం గుర్తుకోచ్చిందా...

-వంద పడకల ఆసుపత్రిని ఓట్లు కోసం బీఆర్ఎస్ నిర్మిస్తే...-స్థానిక ఎన్నికల కొరకు నేటి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకరావడానికి ప్రయత్నం.-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 22 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం ఏడాదిన్నర తర్వాత కాంగ్రెస్ నాయకులకు ప్రజల ఆరోగ్య గుర్తుకొచ్చిందా..? అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డ్ లో వంద పడకల ఆసుపత్రిని అప్పటి ప్రభుత్వము ఓట్ల కోసం నిర్మిస్తే.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం ఆయన వడ్డేపల్లి మండలం శాంతి నగర్ పట్టణంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహంకు పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వంద పడకల ఆసుపత్రిని అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకరా వాలని పలుమార్లు సామాజిక మాధ్యమా లలో వైరల్ అయిన ప్రభుత్వం గాని, ఇక్కడి నాయకులు గాని ఎందుకు స్పందించ లేదన్నారు. జిల్లా స్థాయి ఉన్నత అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన కనీసం స్పందన రాలేదన్నారు. నేడు స్థానిక ఎన్నికల ముందర హడావిడిగా ఆసుపత్రిని సందర్శించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పడంలో ఆంతర్యమే మిటని అన్నారు. ప్రభుత్వంకు ప్రజల ఆరోగ్యంపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఏడాదిన్నర పాటు కాలయాపన చేసి ప్రజల ఆరోగ్యంతో చేలగాటమాడిందనితెలిపారు.అలంపూర్ నియోజకవర్గ ప్రజలు కన్నీళ్లు పెట్టిన కాంగ్రెస్ నాయకులకు కనికరం లేకుండా పోయిందన్నారు.ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించి తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో మండల భాధ్యులు హనుమంతు, బోయ రాముడు, రాముడు, మధు మరియు ఇతరులు ఉన్నారు.



## కబ్జాకు గురైన భూమిని దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించాలి

తహసీల్దార్ కు వినతి పత్రం అందచేసిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రజా గొంతుక //హత్నూర జులై22// కబ్జాకు గురైన భూమిని దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించాలని మంగళ వారం హత్నూరీర తహసీల్దార్ పర్వీన్ షేక్ కు సాదుల్ల నగర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మెమొరాండం అందచేశారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని తుర్కల ఖానాపూర్ శివారులోనిలోని రెండు ఎకరాల 22 గుంటల భూమి కబ్జాకు గురైంది.అట్టి భూమిని గత ప్రభుత్వ అయాం లో దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించడం జరిగిందని వారు పేర్కొన్నారు .2022 సంవత్సరంలో కూడా ఈ విషయం పై కలెక్ట కు పిర్యాదు చేయగా భూమిని సర్వే చేయించారని గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సభ్యులు తెలిపారు. కాగా అధికారులు బదిలీ పై వెళ్ళడం వల్ల అది అలానే ఉండిపోయిందని, ఇప్పటికైనా తహసీల్దార్ సంబంధిత అధికారులు స్పందించి కబ్జాకు గురైన భూమిని దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించాలని తహసీల్దార్ పర్వీన్ షేక్ ను కోరినట్లు వారు తెలిపారు. విషయం పై పూర్తి వివరాలు తెలుసుకొని మీకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎన్ .మనోహర్,శేఖర్,భాస్కర్,కే. రమేష్, ఏ.మల్లేశం, ఎం.దేవదాస్, ఎ.యాదగిరి,కు.రమేష్,కే.కృష్ణ,బి.పాపయ్య,%చీ%. కృష్ణ,%+%.మాణిక్యం,ఏం.వెంకటేష్, డి.మల్లేశం, బి. బాలామని,తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి..

జాతీయ వికలాంగుల హక్కుల వేదిక మెదక్ జిల్లా అధ్యక్షులు దేవయ్య.ప్రజాగొంతుక (పాపన్నపేట, జూలై 22) గ్రామ పంచాయతీలు, మండల , జిల్లా పరిషత్‌లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక మెదక్ జిల్లా అధ్యక్షుడు దేవయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాదం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకుని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాసీర్.ఖాజా తదితరులు పాల్గొన్నారు





## మాజీ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల బీ.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ మాజీ ఎం.పి, మాజీ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూదనారావు, మాజీ మండల కో అప్షన్ సభ్యులు అజారుద్దీన్,మాజీ సర్పంచ్ లు అశోక్, గడ్డం మల్లారెడ్డి, లచ్చయ్య, మనాల బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ సామల దేవరాజం, మాజీ ఎంపీపీ శ్రీలత, బుజ్జయ్య, స్వామి గౌడ్,కొంక నర్సయ్య, బాలే సంజీవ్, దశరథం, కోరుట్ల రవీందర్, రియాజ్, అనిల్ రెడ్డి, అమీర్ సబ్, మిల్కురి మల్లారెడ్డి, గుర్రం మల్లేశం, సురేష్, జేఎస్ గౌడ్, నగేష్, తిరుపతి గౌడ్, రమేష్, పోచంపెల్లి రాజమల్లు,కాంతయ్య అన్నపు తిరుపతి,కొండబత్తిని త్రినాథ్, చందు, అరుణ్, మండల తాజా మాజీ ప్రతినిధులు గ్రామశాఖ అధ్యక్షుడు లు తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ పైపు లీకేజీ...

పలుమార్లు విన్నవించిన పట్టించుకోని అధికారులు. చాపల గూడెం కోడిగ మల్లేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని చాపలగూడెం సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ అయిందని చేపలగూడెం గ్రామానికి చెందిన కోడిగ మల్లేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల నుండి మిషన్ భగీరథ పైపు లీకేజీ అయిందని,నీరు వృధాగా పోతుందని పలుమార్లు ప్రభుత్వ ఉన్నత అధికారులకు వినిపించిన ఎవరు పట్టించుకోకుండా నిమ్మకి నీరేతినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా వర్షాకాలం కావడంతో వర్షం కురిసినప్పుడు వర్షం నీరు అదేవిధంగా ఈ మిషన్ భగీరథ పైపు లీకేజీ కావడంతో మురికి నీరు అంతా ప్రవహించి ఇండ్లలోకి రావడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి ఈ పైపులైను లీకేజీకి మరమ్మతులు చేపట్టాలని కోరినారు.



## మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డిజిల్లాలోవిలీనం చేయాలి

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలని మర్రిగూడ మండల ప్రజలు కోరారు. ప్రజాపాలనలో భాగంగా మంగళవారం నాంపల్లి గాంధీభవన్ లో ఎంఎల్సి అద్దంకి దయాకర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ప్రస్తుతం మర్రిగూడ మండలం నల్లగొండ జిల్లాలో కలదు, మర్రిగూడ మండలానికి నల్లగొండ 60 కిలోమీటర్లు దూరం ఉంది. ప్రజల అవసరాల నిమిత్తం నల్లగొండకు వెళ్లాలంటే సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడం, మర్రిగూడ మండలం నుండి నల్లగొండ జిల్లాకు వెళ్లాలంటే మూడు గంటల సమయం పడుతుంది, అదే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలంటే 40 నిముషాలు పడుతుంది, మాకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం దగ్గరగా ఉన్న సందర్భంగా అన్ని వసతులకు ఇబ్రహీంపట్నం మాకు దగ్గరవుతుంది, కాబట్టి మా మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో విలీనం చేయాలని మర్రిగూడ మండల ప్రజలు వినతి పత్రం లో కోరారు. వినతిపత్రం సమర్పించిన వారు (గిరిజన సంస్కృతి)ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు రామావత్ ధర్మనాయక్, జనంకలం సంపాదకులు నల్ల యాదయ్య లు ఉన్నారు.



## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజా గొంతుక//హత్నూర జులై 22// సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నాగారం ప్రాథమిక పాఠశాలలో మంగళ వారం చందా నగర్ లోని హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ విద్యార్థులకు బాగ్స్,పెన్నులు,పరీక్ష ప్యాడ్స్ ,పెన్సిల్స్ అందచేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని అన్నారు.ఇక ముందు కూడా విద్యార్థులకు చదువుకో వడానికి ఎలాంటి ఇబ్బంది ఉన్న తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సబితా దేవి,ఉపాద్యాయుడు దర్మా రావు,సీ ఆర్ పి స్వామి,తదితరులు పాల్గొన్నారు



## రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

యాదాద్రి భువనగిరి జూలై 22 ప్రజా గొంతుక ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ సన్న బియ్యం తినాలనే ఆలోచనతో ప్రతి ఒక్క పేదవారు ఉపవాసం ఉండవద్దని మంచి నిర్ణయం తీసుకొని రేషన్ కార్డు పంపిణీ చేయడం జరుగుతుంది అందులో భాగంగా మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం రేషన్ కార్డు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డులతో పాటు కళ్యాణ లక్ష్మి చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అందజేశారు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పది సంవత్సరాలు కాలం అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వాలని ఆలోచన ఎందుకు రాలేదో చెప్పాలని ఆయన అన్నారు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క సంక్షేమ పథకం ప్రతి ఒక్కరు అందుతుందని ఆయన అన్నారు ఎవరు నిరాశ చే0 దవద్దని అన్నారు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎమ్మార్వో లాల్ బహదూర్ ఎండిఓ రాములు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీశైలం నుంచి సాగర్ కు కృష్ణమ్మ పరవళ్ళు

నిండుకుండలా తలపిస్తున్న నాగార్జున సాగర్ జలాశయం(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ జులై:22 జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలానికి లక్షకు పైగా క్యూసెక్కుల వరద ప్రవాహం చేరుకుంటోంది. జూరాల 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని రిలీజ్ చేస్తున్నారు అధికారులు. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులుగా ఉంది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215 టీఎంసీలుకాగా, ప్రస్తుత నీటినిల్వ 208 టీఎంసీలుగా ఉంది. వరద ప్రవాహం కొనసాగుతుండటంతో కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 67,346 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు.మరోవైపు శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ కు వరద ప్రవాహం కొనసాగుతుంది. నాగార్జున సాగర్ నీటిమట్టంగత 22 రోజుల్లోనే 55 అడుగుల మేర పెరగడం విశేషం. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ప్రస్తుతం 570 అడుగులకు చేరుకుంది. మరో 20అడుగులు పెరిగితే.. పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోనుంది. అటు ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 312 టిఎంసిలు కాగా ప్రస్తుతం 256టీఎంసీలు నీరు నిల్వ ఉంది. మరో 50 టీఎంసీలు ల నీరు సాగర్ ప్రాజెక్టులోకి చేరితే.. గేట్లు ఎత్తి దిగువన పులిచింతలకు నీటిని విడుదల చేయనున్నారు అధికారులు.ఆగస్టు రెండో తేది వరకు సాగర్ ఎడమ కాలువకు అన్నదాతలకు సాగు నీటి విడుదల చేయనునున్నట్టు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. సాగర్ నుండి 4,618 క్యూసెక్కుల నీటిని ఔట్ ఫ్లో గా విడుదల చేస్తున్నారు ప్రాజెక్ట్ అధికారులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 23 జూలై 2025



## దాశరథి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య నూట ఒకటో జయంతి వేడుకలు రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా బాలబాలికలు పద్యపఠన పోటీలు జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు.దాశరథి కృష్ణమాచార్య జీవిత విశేషాలను ఆయన చేసిన రచనలను సాహిత్య రంగంలో ఆయన కృషిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఉపన్యాసకులు కె.ప్రశాంత్ ,తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ ,ఉపాధ్యాయులు జె.రాజేశం,పి.రాజశేఖర్, ఎ.పద్మ,జి.తరంగిణి,ఎ.రజిత, పి.రమేశ్ అర్షియాఫర్వీన్ , సీనియర్ పాత్రికేయులు సయ్యద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ లో చత్రపతిసినిమా రిపీట్

కాట్రాజు లాగా మారి వలస వాదుల శ్రమదోపిడి...నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ జులై:22

వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించి,పునర్జన్మ ప్రసాదించిన జిల్లా పోలీసులు...వారి చెర నుండి రక్షించిన పోలీసులు, రెవెన్యూ, లేబర్, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది..బాధితులకు నిండు భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ....మీరు చేసిన కష్టానికి వారి వద్ద నుండి డబ్బులు ఇప్పించే బాధ్యత మాది...మానవ అక్రమ రవాణా గుట్టురట్టు...36 మంది కార్మికులను అందులో బాలకార్మికులు నలుగురిని రక్షించిన జిల్లా పోలీసులు...8 మంది అరెస్ట్...దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక ఆధ్వర్యంలో ఆపరేషన్.వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్...

## జీఎం షాలెం రాజుకు జన్మదిన శుభాకాంక్షలు
## తెలిపినఏఐటీయూసీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ జులై 22/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు పుట్టినరోజు వేడుకలు ఈరోజు కొత్తగూడెం ఏరియాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు షాలెం రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీఎం షాలెం రాజు చేత కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, షాలెం రాజు సమర్థవంతమైన నాయకత్వంలో కొత్తగూడెం ఏరియా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆయన దీర్ఘాయుష్షుతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ వేడుకల్లో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, పీవీకే పిట్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వర రావు, ఆఫీస్ బేరర్ బండారి మల్లయ్య, ఏరియా వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్, జీఎం ఆఫీస్ పిట్ కార్యదర్శిణి సౌజన్య, మండల రాజేశ్వరరావు, ట్రేడ్స్‌మెన్ గౌరవాధ్యక్షులు సాంబమూర్తి, కాంపెల్లి రమేష్, ఓం ప్రకాష్‌తో పాటు పలువురు ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలఎన్నికల లో గులాబీ జెండా ఎగరాలి



స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగే పరిస్థితి లేదు బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఒంటెద్దు నరసింహారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశానుసారం,హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన హుజూర్ నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సర్పంచ్,ఎంపీటీసీల పదవీకాలం ముగిసి ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ పార్టీ అసమర్థ పరిపాలనకు నిదర్శనమన్నారుగ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీలు లేక అభివృద్ధి కుంటుపడిందని పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ లాంటి చిన్న చిన్న సమస్యలు కూడా నెరవేర్చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారుసకాలంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడం వలన తెలంగాణ పల్లెల్లోకి కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు 1170 కోట్లు రాకుండా పోయి తెలంగాణ పల్లెలు నష్ట పోయాయన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటేలు 420 హామీలు అని చెప్పి ఒకటీ అమలు చేయకుండా దొంగ హామీలతో గద్దెనెక్కి ఇప్పుడు వాటిని విస్మరించారని సోనియా రాహుల్,ప్రియాంక లాంటి జాతీయ నాయకుల్ని తీసుకొచ్చి డిక్లరేషన్లు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు.రైతుబంధు, రైతు బీమా కల్యాణ లక్ష్మి, మొదలుకొని పింఛన్లు, స్కూటీలు, మహిళలకు 2500, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ లాంటి పథకాలు ఇస్తామని చెప్పి ఆయొక్క వర్గాలను పూర్తిగా నిరాశపరిచారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగే పరిస్థితి లేదు, ప్రజల్లో పూర్తి వ్యతిరేకత నెలకొన్న నేపథ్యంలో వారి అభ్యర్థులు ధైర్యాన్ని కోల్పోయారు అన్నారు మన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సమాయత్తమై, సమిష్టిగా పనిచేసి గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మన సత్తాను చాటాలి అన్నారు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి నాటి కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకి గుర్తు చేయాలన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ ప్రతిపాదన తెచ్చి బీసీలను మభ్య పెట్టాలని చూస్తున్నారని అది కార్యరూపం దాల్చే ప్రసక్తే లేదు అన్నారు రైతులని రైతు బీమా, రైతు భరోసా పేరిట మోసం చేసి రైతు రాజ్యం తెస్తామంటూ కాంగ్రెస్ నాయకులు చెప్పిన నిలువన మోసం చేశారన్నారు రైతులకు రైతు భరోసా పేరిట బకాయి పడ్డాయి 27 వేల కోట్ల ధనం ఏమైనట్టు,ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు జేబులు నింపుకుంటున్నారు.ప్రతి కాంట్రాక్టులో, ప్రతి పనిలో 20 శాతం కమిషన్ తీసుకుంటున్నారంటూ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తీవ్రస్థాయిలో ఉంది, ముఖ్యమంత్రి సీటు నుండి ఎప్పుడు గద్దె దించుతారోనని రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందిరేవంత్ తన గురువు చంద్రబాబు కాలచంతన చేరి తెలంగానాని బాబుకి పణంగా పెట్టాడు. 18 నెలల్లో ఢిల్లీకి 48 సార్లు వెళ్లి ఒక్కసారి కూడా రాహుల్ అపాయింట్మెంట్ దొరక్క దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు.కాంగ్రెస్ పార్టీకి బాసులు ఢిల్లీలో ఉంటారని కానీ మన పార్టీకి ప్రతి కార్యకర్త బాసే అని అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ తిరిగి వస్తారు కాబట్టి కార్యకర్త ధైర్యం కోల్పోకుండా ఉండాలి.కష్ట కాలంలో పార్టీని వదిలేసి వేరే పార్టీలో చేరిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి, హుజూర్నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్,మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, షేక్ అలీ కీత జయమ్మ ధన మూర్తి పత్తిపాటి రమ్య నాగరాజు గల్లా సైదులు,అద్దంకి సైదేశ్వర రావు, పల్లె నాగిరెడ్డి,మాజీ ఎంపీటీసీ చికూరి రాజారావు, మాజీ వైస్ ఎంపీపీ మల్లెపల్లి వీరబాబు మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి సామల మట్టారెడ్డికట్ట సతీష్, లింగారెడ్డి ముక్కెర్ల మట్టయ్య, నరసింహారావు గోలి శ్రీను చికూరు నారాయణ తోట బిక్షం, మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య, గొర్రె సూర్యనారాయణ మాడుగుల పరుశురాం కడియం అశోక్ పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు , దుగ్గి నరసింహారావు, ఎండి ముజీబ్, గండు సైదులు, వెంగళరావు ఆవులదొడ్డి నరసింహయ్య యాదవ్, మేడి రాము, సామల బ్రహ్మారెడ్డి, జింకల శ్రీనివాస్ చెడపంగు వెంకటేశ్వర్లు, జోజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులుసతీష్ వార్డు సభ్యులు పిచ్చి బాబు,రమేష్ బిఆర్ఎస్ నాయకులు వెంకన్న నకిరేకంటి కోటయ్య కిరణ్ నాగేశ్వరరావు సీతారామయ్య లక్ష్మణ్ దావీద్ సుందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలోపేదలకుఇంటిపట్టాలు,ఇందిరమ్మఇండ్లుఇవ్వరా?



-పేదలకు ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఉధృత పోరాటాలు తప్పవు-ఎంసిపిఐ(యు) కలెక్టరేట్ ముట్టడిలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ప్రజా పాలనలో పేదలకు నిలువ నీడ ఇంటి స్థలాలు పట్టాలు కనీస సదుపాయాలు కల్పించరా అని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రశ్నించారు.పేదలకు ఎన్నికల హామీలను వర్తింపజేసి అమలు చేయకపోతే ఉధృతమైన ప్రజా పోరాటం తప్పవని హెచ్చరించారు.భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎం సి పి ఐ (యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పేదలు తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఏకశిలా పార్కు నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు ఆటపాటలతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గాదగోని రవి మాట్లాడుతూ...అట్టడుగు వర్గాన ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం కొద్ది మంది ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని గత ప్రభుత్వ వైఫల్యాలను సాకుగా చూపించి ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన నేటికీ ఏ ఒక్క పేదవాడికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వకపోవడమే ఎందుకు నిదర్శనం అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రచార ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారు తప్ప అసలైన పేదవారికి మంజూరి ఇవ్వటం లేదన్నారు.పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించి పట్టాలు ఇవ్వాల్సింది పోయి కబ్జాదారులకు వ%శీ%త పడుతూ పేదలను ఖాళీ చేయించి కుట్ర పనుకుని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తక్షణమే పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు రోడ్లు డ్రైనేజీ కరెంటు ఇంటి నెంబర్లు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాలోతు సాగర్,ముక్కెర రామస్వామి,మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ లు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పదివేల మంది పేదలు అనేక సంవత్సరాల క్రితం నుండి ప్రభుత్వ భూములను రక్షించి గుడిసెలు వేసుకుని తలదాచుకుంటున్నారని అలాంటి వారికి ఇంటి పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా గత ప్రభుత్వములే ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని వరంగల్ నగర పరిధిలోని జక్కలొద్దీ లెనిన్ నగర్ బెస్తం చెరువు నానిమియా తోట రాజీవ్ గృహకల్ప మైసయ్య నగర్ పిఏ నగర్ ఓంకార్ నగర్ ఆర్ఎస్ నగర్ ఓఎస్ నగర్ సుందరయ్య నగర్ ఎమ్ఎచ్ నగర్,నర్సంపేట పట్టణంలోని జ్యోతి బస్ నగర్ కారల్ మార్క్స్ కాలనీ తదితర కాలనీలను తక్షణమే అధికార యంత్రాంగ%శీ% సందర్శించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని లేకపోతే పేదలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించే ఇందిరమ్మ ఇండ్లలో గుడిసె వాసులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు.అనంతరం ప్రతినిధి బృందం కలెక్టర్ కార్యాలయ ప్రతినిధికి సమస్యలతో కూడిన మెమొరాండాన్ని ఇచ్చి వారి హామీ తో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి నర్ర ప్రతాప్ మంద రవి నాగెల్లి కొమురయ్య యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ మహిళ సంఘం జిల్లా కార్యదర్శులు కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోతు ప్రత్యూష ఎగ్గెని మల్లికార్జున్ మహమ్మద్ అక్బరుద్దీన్ మహమ్మద్ ఇస్మాయిల్ తాటికాయల రత్నం గణిపాక ఓదేలు నరసయ్య నలివెల రవి మాలి ప్రభాకర్ పరిమెల గోవర్ధన్ రాజు బజ్జం కోటేశ్వరరావు మైదం వేణు వీరస్వామి శేఖర్ కళా ఆశా బేగం సుభాష్ మాధవి పెద్ద లావణ్య దాసారపు అనిల్ పూలమ్మ సునీత నరసయ్య కైసర్ బేగం జెట్టిరాజు రేణుక భరత్ మల్లయ్య లావణ్య సునీత ప్రమీల బిందు విమల ప్రమీల పద్మ అశోక్ జయమ్మ రఘుపతి రవీందర్ ఉసిల్ల శ్రీనివాస్ వినయ్ లక్ష్మణ్ యాదయ్య యమున వెంకన్న స్వప్న సల్మా విజయ తదితరులతో పాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

## ప్రతీ ఓటును గెలవాలంటే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ
# విధానాలు,అభివృద్ధి కృషిని నిక్షిప్తంగా వివరించాలి



రాష్ట్ర బిజెపినాయకులుసూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డిప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో, బిజెపి మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి కార్యచరణనిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు మాజీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి బలోపేతం కలిగించే కీలక అవకాశంగా ఉపయోగించుకోవాలని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ ఓటును గెలవాలంటే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలు,అభివృద్ధి కృషిని నిక్షిప్తంగా వివరించాలన్నారు.ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేకూర్చడమేనని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, ఆయుష్మాన్ భారత్, ఉజ్జ్వలా యోజన, ఆవాస్ యోజన, హర ఘర్ జల్ వంటి పథకాలు దేశంలోని కోటి మందికి పైగా లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. కార్యకర్తలు సాధారణ ప్రజల జీవితాల్లో చోటుచేసుకున్న మార్పులను నిస్సంధేహంగా ప్రజలకు వివరించాలి అని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అన్ని అబద్ధపు ప్రచారాలు చేసింది అమలకు చేతకాని 420 హామీలతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసింది. ఈ వర్క్‌షాప్‌లో ఎన్నికల నిర్వహణ,ఓటర్ల విశ్లేషణ, ప్రచార వ్యూహాలు, బూత్ స్థాయి సమన్వయం, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించబడింది.ప్రతి కార్యకర్త అభివృద్ధి ప్రజల మధ్య నమ్మకం నింపాలని భాగ్యరెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల మండల ప్రభారీ బాల వెంకటేశ్వర్లు, కాటిబోయిన లింగరాజు, బండారు నాగరాజు, కొమ్ము రమేష్, మామిడి వెంకటేశ్వర్లు,పొల్ల నరసింహా రావు కొంకాయల మస్తాన్ రెడ్డి,భీమన చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నిరుద్యోగులకు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ ప్రజా గొంతుక జులై 22 పాల్వంచ






యువజనుల ప్రాధాన్య తో ఈ దేశ జాతీయోత్పత్తిని పెంచి,సగౌరవంగా నిలబెట్టాల్సిన స్థితిలో గంజాయి,డ్రగ్స్,మత్తు పానీయాలతో యువతను ప్రభుత్వాలు ప్రేరేపిస్తున్నాయి అని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మంగళవారం పాల్వంచ పట్టణంలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతిశీల యువజన సంఘం జనరల్ కౌన్సిలింగ్ సభ లో ఆయన అన్నారు.ఈ జనరల్ కౌన్సిల్ సభకు అధ్యక్షులుగా ధారావత్ దేవా,పూణెం మంగయ్య, నిర్వహించారు.జెండా ఆవిష్కరణ సంఘ జిల్లా అధ్యక్షులు ధారావత్ దేవ ఎగరవేయడం జరిగింది.అనంతరం సభ ప్రారంభంలో అమరవీరుల సంతాప సభ తీర్మానం సంఘ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వి అజయ్ మాట్లాడుతూ.సమాజ మార్పులో,అభివృద్ధిలో అగ్రభాగాన నిలబడే యువతను ఈ దేశ పాలక వర్గాలు విస్మరిస్తున్నాయి అని,యువతను పాపన,నవ జీవన,బృందావన నిర్మాతలుగా మార్చాల్సిన ప్రభుత్వాలు నిరుద్యోగ యువకులుగా నిలబెడుతున్నాయని.దేశ జనాభాలో 40 శాతానికి పైగా యువతి,యువకులు ప్రాబల్యం కలిగి ఉండి కూడా ఆకలి సూచీ పట్టికలో అగ్ర భాగాన ఉన్నాం.నిద్రలేస్తూనే దేశభక్తి రసాల్ని పిండే పాలకులు,యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ప్రతి ఎన్నికల సందర్భాలలో ఉచిత వాగ్దానాలు, ప్రగల్భాలూ పలుకుతూ పబ్బం గడుపుతున్నారు.కానీ నిజమైన ఆచరణ,ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం కనీస స్పృహ లేదు.అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని విమర్శించారు.యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను నిషేధించాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైద్యులు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని,జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రతి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్స్ లలో డాక్టర్స్,మందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని,ప్రైవేట్,కార్పొరేట్ హాస్పటల్లో అధిక ఫీజులను అరికట్టాలని,ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలుపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని,నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని,యువకులకు గ్రంథాలయాలను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం సంఘం రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు,జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ లు మాట్లాడుతూ.యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు.వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు.దేశంలో కోట్లాదిమంది యువకులు,ఉపాధి లేక రోడ్లపై నిరాస్యులై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా,ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు.కనీసం నిరుద్యోగ భృతి అయినా అమలు చేయడం లేదని,కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని,నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ,మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది.యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్ లకు,డ్రగ్స్ లకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యవసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారని,పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.జనరల్ కౌన్సిల్ ల్లో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్ష కార్యదర్శులుగా పూనెం మంగయ్య, కొర్సా రామకృష్ణ,ఉపాధ్యక్షులుగా సనప కుమార్,సహాయ కార్యదర్శిగా ఏనుగుల సతీష్,కోశాధికారిగా కుంజా అర్జున్,కమిటీ సభ్యులు బాడిషా లక్ష్మణరావు,ముసకి లక్ష్మణ్,ఏనుగుల,శాంతారావు,వల్లోజీ చంద్రశేఖర్,బానోత్ జగదీష్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,పార్టీ అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము,టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ మరియు జిల్లా నాయకుడు కల్లూరి కిషోర్ యువతను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సభకు జిల్లా యువత పాల్గొనడం జరిగింది

## తీజ్ వేడుకలలో పాల్గొన్న కైరిగూడ బంజారా ఆడబిడ్డలు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ ఆసిఫాబాద్ జిల్లా మంగళవారం ఖైరిగూడ లంబాడి తండాలో ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు బంజారా ఆడబిడ్డలు జరుపుకున్నారు పెళ్ళికాని ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు ఉపవాసం ఉంటూ యూరియా మరియు గోధుమ విత్తనాలు వేసి మొలకలను వేస్తారు వేసిన ఆ మొలకలను తొమ్మిది రోజులు పాటు భక్తిశ్రద్ధలతో కొలుస్తారు మొలకలు వచ్చిన తర్వాత బంజారా ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి దగ్గర భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి ఆ యొక్క మొలకలను ఊరి చివరలో గల చెరువులో వేసి కుటుంబ సభ్యులకు మరియు ఊరి ప్రజలకు ఎలాంటి కీడు జరగకుండా ఉండాలని ఆ యొక్క దేవుడిని వేడుకుంటూ వరి మొలకలను నిమజ్జనం చేస్తారు ఈ కార్యక్రమంలో అజ్మీర సురేష్, చాందిని బాయ్,రాథోడ్ కల్పన,కూన్సత్ విజయ మరియు తదితరులు పాల్గొన్నారు

## యూరియా నిలువలు బోర్డ్ ఏర్పాటు చేయాలి

మండల వ్యవసాయ అధికారి ఝాన్సీప్రజా గొంతుక న్యూస్ 22 07 2025




మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రతి సెంటర్ లో రైతులకు యూరియా నిలువలు అర్థం అయ్యే విధంగా షాపు బయట బోర్డు ఏర్పాటు చేసేవిధంగా సూచనలు చేయటం జరిగింది..రైతులు వారికి కావలసిన ఎరువుల వివరాలు బోర్డు లో రాసి పెట్టిన ధరల వివరాలు చూసుకుని కొనుగోలు చేసుకునే అవకాశం ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు మండలంలోని 200 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని మొదటి విడత రైతులందరికీ సరిపోయే విధంగా యూరియాఉంచామని తెలిపారు



## ఘనంగా శివ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(జులై 22)సూర్యాపేట: పెన్ పహాడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య శివ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తుంగతుర్తి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మూడ్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, ఊట్కూరి దివ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఎస్ఐ)రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు




జిల్లా ఉపాధ్యక్షుడు మీసాల వీరబాబు. ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఎస్ఐ) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.మంగళవారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి వై ఎఫ్ ఐ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు మాట్లాడుతూ డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని స్థానికంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు బంద్ కి సహకరించాలని అన్నారు.అదే విధంగా ప్రయివేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని అనేక ఏండ్లుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేశాయని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిలేకపోవడం వల్లే విద్యారంగం కుంటుపడిందని తెలిపారు పెండింగ్ లో ఉన్న రూ. ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను కల్పించాలనీ, నిధులను కేటాయించాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలనువిడుదల చేయాలని తెలిపారు.ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి.ఎన్ ఈ పి -2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్,పట్టణ కమిటీ సభ్యులు పవన్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహకారం





రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహకారం అవుతుందని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు.ప్రజల సమస్యలను సావధానంగా వింటూ మంత్రి కొండా సురేఖ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చని మంత్రి సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు.సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్న నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.దేశంలో ఏ రాష్ట్రంలోరాని ఆలోచన విధానం ఈరోజు సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్న బియ్యం సరఫరాఅవుతుందని తెలిపారు.ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు.పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని మంత్రి సురేఖ తెలిపారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇటీవల బాధితులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలను నేనున్నానంటూ పరామర్శించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ 42వ డివిజన్లోని కొండమీది రాజన్ బాబు తల్లి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కరీమాబాద్ లో వార్త రిపోర్టర్ శ్యాంసుందర్ సతీమణి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తూర్పు కోటలో నలివెల హనుమంతు ఇటీవల మరణించగా వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకులు,కొండా అభిమానులు,సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.


RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 23 జూలై 2025



# ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహలక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ,గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల,ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును గింజల నరేందర్ రెడ్డి వాసంతి దంపతులు పురం నాగరాజు లు చేయించారుఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,ధర్మకర్తలు గంధం అంజయ్య,తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు కోలా కృష్ణ ప్రసాద్,పెనుబేల్లి హనుమంతరావు, మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు,పి శ్రీనివాసచార్యులు మరియు సురభి సైదులు,చిన్ను శ్రీనివాసరెడ్డి,సారెడ్డి వీరారెడ్డి,నీలా సాయికుమార్,పేరబోయిన వీరయ్య, గార్లపాటి భరత్ చంద్ర ఊటుకూరి బోనచంద్ర,వాసంతి,వీణ,విజయలక్ష్మి, సాయి ప్రసన్న, యామిని,సరస్వతి, మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అమ్మవారి పలారం బండి తొట్టెల ఊరేగింపు,



తొట్టెల ఊరేగింపుల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ . ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జులై 22, ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని పటాన్‌చెరు, గంగారం, రామచంద్రపురం, ముత్తంగి, ఇంద్రకరణ్ ప్రాంతాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అమ్మవారి పలారం బండి మరియు తొట్టెల ఊరేగింపుల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దివ్య దర్శనం పొందారు. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరాధనాస్థానం అయిన బోనాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి పండుగల్లో పాల్గొనడం నాకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్యాలు, ఆనందసంపదలు కలగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తంగి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు



తహసీల్దార్ పర్వీన్ షేక్ ప్రజా గొంతుక//హత్నూర జులై22// తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టినట్లు తహసీల్దార్ పర్వీన్ షేక్ అన్నారు.ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతుల భూ సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు.రికార్డుల్లో తప్పులు దొర్లి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగు తు న్నారని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల లో 20రోజులపాటు రెవెన్యూ ,గ్రామ సభలు నిర్వహించి ప్రజలనుంచి వచ్చిన అర్జిలపై విచారణ చేస్తున్నామన్నారు.వ్యవసాయేతర భూములకు ఆన్లైన్ లో జరిగిన తప్పిదాల వల్ల రైతు భరోసా వచ్చినట్లు గుర్తించామన్నారు.వాటిని వెంటనే నిలిపివేసి తప్పిదాలను సరి చేసినట్లు పేర్కొన్నారు.కొందరు భూ భారతి చట్టంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాంటి వారిపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రొఫెసర్ మృతి పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపం



ప్రజాగొంతుక /హైదరాబాద్/ జూలై /22 ప్రముఖ తెలంగాణవాది, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కుంభం మధుసూదన్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తంచేశారుతెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి ఆయన చేసిన కృషిని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర గుర్తు చేసుకున్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా ఆయన సేవలు ప్రశంసనీయమన్నారు.శోకతప్త హృదయులైన మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు,అభిమానులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.



# తెలంగాణ భవన్ లో స్వర్గీయ మహాకవి దాశరథికి కేటీఆర్ తో కలిసి నివాళులు అర్పించిన :ఎంపీ రవిచంద్ర మరియు బిఆర్ఎస్ ప్రముఖులు

ప్రజాగొంతుక/ హైదరాబాద్/ జూలై /22 "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులకు బీఆర్ఎస్ ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు.స్వర్గీయ దాశరథి శత జయంతి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, సబితా ఇంద్రారెడ్డి,వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.



# ఎస్ డి ఎల్ విజయ్ దళపతిని పోలీసులు ముందస్తుగా అరెస్ట్

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం లో భాగంగా హైదరాబాద్ వెళ్లకుండా ఎస్ డి ఎల్ విజయ్ దళపతి నీ (రాంబాబు) ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. కేజ్రీవాల్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు పై తెలంగాణ అమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన పిలుపు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అమ్ ఆద్మీ పార్టీ పొత్తుతో ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చినంక అధికారం చూసుకొని అరవింద్ కేజ్రీవాల్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం ఖండిస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలని తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుంది.




# పరిసరాలుపరిశుభ్రతప్రజలశ్రేయస్సు కోరుకునే ప్రజా సేవకుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ ప్రజలు వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు వహించాలివర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మన ఇండ్ల చుట్టుపక్కల ఏ లాంటి చెత్త చెదారాలు ఉండకుండా కోరపల్లి గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ గ్రామ ప్రజలకు సూచించాడు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా ముందు జాగ్రత్తగా గ్రామ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలనిసూచించారు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చిత్తాచెదారాలు గ్రామపంచాయతీ నుండి ఇచ్చిన చెత్త డబ్బాలలో వేసి గ్రామపంచాయతీ కార్మికులకు అందజేయవలసిందిగా తెలిపారు పరిసరాలు శుభ్రంగా లేకపోతే జ్వరం మలేరియా డెంగు వంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు ముఖ్యంగా ఇంటి దగ్గర ఉండే కుండలలో పాత టైర్లలో నీళ్లు నిలువ చేసే కుండలలో ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు



# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న కార్పరేటర్ రాగంనాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 22 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకల్లో ఆర్.సీ పురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్ తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాండ్‌మేళాలు, కళాకారుల విన్యాసాలు, పోతరాజుల నృత్యాలతో బోనాల వేడుక కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. శ్రీ ఎల్లమ్మ తల్లి కృప ఎల్లప్పుడూ మార్కెట్ వ్యాపారులపై, ప్రజలపై ఉండాలని కోరుకుంటూ ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, మొయిజ్, డి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, శ్యామల రాజు, లాల, రామ్ చందర్, అస్లాం, అజీమ్ మార్కెట్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పలహార బండి ఊరేగింపు ..పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 22 (ప్రజాగొంతుక) : ఆషాఢ బోనాల ఉత్సవాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మియాపూర్, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ లో బోనాల ఉత్సవాలలో వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో, మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో బోనాల ఉత్సవాలలో భాగంగా సహదేవ్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి పలహార బండిని ప్రారంభించారు. ఫలహారం బండి ఊరేగింపు ముందు పోతురాజులు, వివిధ వేషధారణలు, కళాకారుల ప్రదర్శనలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగని అన్నారు.అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశంతో నియోజకవర్గం లోని ప్రతి గుడికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలి..

సిపి అంబర్ కిషోర్ ఝా ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి సిబ్బంది బాధ్యతగా పని చేస్తూ ప్రజలలో ఒకరిగా ఉండాలి రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి జోన్ పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా, అసాంఘి కార్యకలాపాలను నిరోదించాలని సిబ్బందిని ఆదేశించారు. పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలి అని ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలని సిబ్బందికి తెలిపినారు. గంజాయి రవాణా, వినియోగం నిరోదించేలా బాధ్యతగా పని చేయాలని అన్నారు. పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలని అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. బాగా పని చేసే సిబ్బందికి రీవార్డ్స్, ప్రోత్సాహకాలు ఉంటాయి అని తెలిపినారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సీపీ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.%ఎ%ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్ఐ డి. రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.









# కలుషిత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 22 (ప్రజాగొంతుక) : కలుషిత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లోని స్థానికవాసులు కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి కలుషిత త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం నెహ్రూనగర్, ప్రశాంతినగర్ కాలనీవాసులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించమని ఎలక్ట్రికల్ డిపార్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు వెడల్పు కొరకు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంపులను తొలగించాలని రోడ్డు వెడల్పు కొరకు స్థానికవాసులు సహకరించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిఈ నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా రెడ్డి, ప్రభాకర్, మహేందర్ సింగ్, రేణు, దస్తగిరి, స్వామి, మహేష్, ప్రభాకర్, మల్లేష్, విజయ్, శ్రీశైలం, కుమార్, అశోక్, వంశీ, సాయి, చంటి మహిళలు స్వర్ణ, కాంత కుమారి, ప్రసన్న, పుష్ప, రాజమణి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# దశదిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్రపద్మశాలిసంఘంనాయకులు

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గాజంగి అఖిల్ నానమ్మ గాజంగి లక్ష్మి దశదిన కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబసభ్యులైన గాజంగి సంపత్, వెంకటేష్, వీరాస్వామి, అఖిల్ లను రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ,రాష్ట్ర కార్యదర్శి చిలకమారి శ్రీనివాస్,బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, కాంగ్రెస్ నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, పాత్రికేయులు జూపాక శివమణి, టి ఆర్ ఎస్ నాయకులు గూట్ల మల్లికార్జున తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 22 (ప్రజాగొంతుక) : సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (%రాజుజు%), గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, మరియు ట్రిస్టెన్ ఐ విజన్ ఫౌండేషన్ సంయుక్తంగా మంగళవారం సైబరాబాద్ హెడ్‌క్వార్టర్ లో ఉచిత వైద్య ఆరోగ్య పరీశీలన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నాలుగు రోజుల వైద్య శిబిరం (22 నుంచి 25 జూలై 2025 వరకు) ప్రత్యేకంగా సైబరాబాద్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన 685 మంది సిబ్బంది కోసం నిర్వహించనున్నారు. ఉదయం 7:00 గంటల నుంచి 9:00 గంటల మధ్య రక్త నమూనాలను సేకరణ జరుగుతుంది. ఆ తరువాత ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ శిబిరంలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలలో ఎత్తు, బరువు, బీఎంఐ, బీపీ, రక్త పరీక్షలు %-% డయాబెటిస్, ఎఫ్బీఎస్, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ టెస్ట్‌లు (%ఇ3, ఇ4, బాఇ), ఎపాఇ1%, సీరమ్ క్రియాటినిన్ %-% ఉన్నాయి. కంటికి సంబంధించిన పరీక్షలు, %జాజా (జశీజీఈ ాాశీజీఈ జఱఐుజుఇ) స్క్రీనింగ్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వారికి మందులు సూచిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) డా. గజరావు భూపాల్, ఐపీఎస్., శిబిరాన్ని సందర్శించి, ఆర్గనైజర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర ముఖ్యఅతిథులు %-% సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ సమీర్ , %బాజె% ఏడీసీపీ హనుమంత రావు, ఎస్సీఎస్సీ సీఈఓ నావేద్ ఆలమ్ ఖాన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ గ్లోబల్ సీఈఓ %ఐ% ఎస్సీఎస్సీ హెల్త్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ డా. చిన్నబాబు, ఎస్సీఎస్సీ హెల్త్ మేనేజర్ ప్రవీణ్ ఉమ్మడి, ట్రిస్టెన్ ఐ విజన్ ఫౌండేషన్ చైర్మన్ డా. జగదీష్ రెడ్డి నేతృత్వంలోని బృందాలు పాల్గొన్నారు. మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు %మీూ-×% ప్రశాంత్ బాబు, %మీూ-××% వీరలింగం, సైబరాబాద్ వైద్యులు డా. సుకుమార్, డా. సరిత, ఇతరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు





కుల్కచర్ల ఎస్సై.రమేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎస్సై. రమేష్ కుమార్ ప్రమాదాల పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని,నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని రోడ్ల పైన వాహనదారులను ముమ్మరంగా తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు ఇష్టానుసారంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి వాహనదారులు పాటించాలని లేకపోతే కేసులు నమోదు చేస్తామని సూచించారు. ప్రధానంగా రోడ్ల పైన యువకులు ఇష్టానుసారంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.ముఖ్యంగా మైనర్ బాలలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అదేవిధంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు.





# సమస్థా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి:

ఏఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని,అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఒక సైన్యం కావాలని ఏఐసిసి సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్ నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ కోసం 365 రోజులు పని చేసిన వారికి పదవులు దక్కుతాయన్నారు. సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు.10 సంవత్సరాల అరాచక పాలనకు వ్యతిరేకంగా మనం పని చేసి కేసులు,మానసిక వేదనను భరించామన్నారు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అప్పులపాలైందని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు సైనికులు పని చేయాలని,రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని రైతులు భరోసా తొమ్మిది వేల కోట్లు ఇచ్చిందని 21 వేల కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిందని ప్రజలు సానుకూల వైఖరితో ఉన్నారని ప్రతి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజల మద్దతు లభిస్తుందని అన్నారు. కాబట్టి ఈ విషయాన్ని పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ యొక్క గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టంగా బలంగా ఉందని తెలిపారు.పార్టీ జెండా పట్టుకొని పదేళ్ల నుంచి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ పదవులు లభిస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ , పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కోతి గోపాల్ రెడ్డి, తూముల సురేష్ రావు,వీరన్న నాయక్,వేముల కొండ పద్మ,చింతమల్ల రమేష్,తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గుడిపాటి నరసయ్య,ఎలిమినేటి అభినయ్,తండు శ్రీనివాస్ యాదవ్,జావెద్ బేగ్,శ్రీనివాస్, నాగుల వాసు, బెంజారపు రమేష్ గౌడ్,ఊట్కూరి దివ్య , బయ్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రేకంపల్లి పైలట్ ప్రాజెక్టు గ్రామంలో ఎంపీడీవో పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి రేకంపల్లి పైలట్ ప్రాజెక్టు గ్రామంలో మరో 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు గతంలో 68 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందజేశారు రేకంపల్లి గ్రామంలో ఎంపీడీవో ఎల్ అరుంధతి ఇందిరమ్మ ఇండ్ల నిరుపేద లబ్ధిదారుల వివరాలు పరిశీలించారు అరుంధతి మాట్లాడుతూ వారికి త్వరగా ప్రొజెడింగ్ ఆర్డర్ వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు నిరుపేద అర్హత ఉన్న ప్రతి ఒక్క ఇంటి లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా బాధ్యత తీసుకుంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు కన్నయ్య కార్యదర్శి అశోక్ మండల యూత్ నాయకులు కొలుగూరి సుమంత్ గద్దం రజనీకాంత్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు





# షాట్ పుట్ లో గోల్డ్ మెడల్ సాధించిన శ్రావ్యశ్రీ అభినందించిన హెడ్మాస్టర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జ్యోతి నగర్ ఎన్టిపిసి లో జిల్లాస్థాయి అథ్లెటిక్ మీట్ షాట్ పుట్ , అండర్ 16 గర్ల్స్ విభాగంలో ఓదెల మండలం కొలనూర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని రేండ్ల శ్రావ్యశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భముగా పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు, రేండ్ల శ్రావ్యశ్రీని, అభినందించి గోల్డ్ మెడల్ అలంకరించారు. విద్యార్థినికి షాట్ పుట్ లో చక్కని కోచింగ్ మరియు ప్రోత్సాహం అందించిన పిడి శ్రీ పూరెల్ల సదయ్యని విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అందరూ అభినందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 23 జూలై 2025

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం...



ప్రజాగొంతుక /కేసముద్రం /జూలై /22గత 11ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదిక నందు నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి డా భూక్యా మురళీ నాయక్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేసి నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు..ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయిందని అన్నారు. కేసముద్రం మండలంలో 4వేల839 మంది కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 51వేల 893 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని తెలిపారు..ఇంకా రేషన్ కార్డు రాని వారు మీ సేవా ద్వారా కానీ, తహసీల్దార్ కార్యాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతిపక్షాల కళ్ళకు కనిపించడం లేదని ఆరోపించారు. విమర్శలు చేసే ముందు ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, తలకు మించిన అప్పుల భారం ఉన్నా అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని మనమే కాపాడుకోవాలని కోరారు.గతంలో ఎన్నడూ లేని, ఏ ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. దేశంలోనే వినూత్నంగా ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేద ప్రజల ఆకలి తీర్చిన ఏకైక ప్రభుత్వం కూడా కాంగ్రెస్ మాత్రమేనని కొనియాడారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ 21కోట్ల పంట రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు బోనస్ అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా సంక్షేమ పథకాల అమలుకు కొత్త బాష్యం చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి, ఏపిఎం రాజీవ్, ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ రావుల మురళి డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో ఘనంగా సంక్షేమ పథకాలు అమలు..





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 4847 మంది నూతన రేషన్ కార్డులు మంగళవారం పంపిణీ చేశారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ తిరిగి కాళ్ల చెప్పులు అరిగి అలిసిపోయారే తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 4,847 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అందులో అనుసంధానం చేస్తూ 24 వేల 770 మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే గతంలో ఉన్న రేషన్ కార్డులలో 10 వేల 715 మంది సభ్యులను జత చేయడం జరిగిందని, దీనితో నియోజకవర్గంలో మొత్తం 35 వేల 485 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అలాగే 3 వేల 289 రేషన్ కార్డు దరఖాస్తులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత టిఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు కాని ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అలాగే పెద్దపల్లి కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు మరియు డిఎస్ఓ, నియోజకవర్గంలోని పలువురు తహశీల్దార్లు మరియు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ సీడ్స్ హైబ్రిడ్ వరి "లక్ష్మీ-మెహెర్" నాటు వేసే పద్ధతిపై అవగాహన సదస్సు




ప్రజాగొంతుక న్యూస్/సిద్దిపేట జిల్లా:గజ్వేల్ మండలం పాతూరు గ్రామానికి చెందిన రైతు బి.జోసెఫ్ ఈ వానకాలపు పంట నిమిత్తం లక్ష్మీ-మెహెర్ అనే హైబ్రిడ్ వరి విత్తనము తన రెండు ఎకరాల పొలానికి సరిపడా కొనుగోలు చేసి నారు పోసుకోవడం జరిగింది.లక్ష్మీ-మెహెర్ నూతనంగా ఉత్పత్తి చేసిన హైబ్రిడ్ కావున రైతులకు లక్ష్మీ సీడ్స్ సంస్థ అధికారులు నాటువేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో వరి నారు మొక్కకు,మొక్కకు మధ్య దూరము అలాగే పాదుకు ఎన్ని మొక్కలు(కర్రలు) నాటువేసుకోవాలి,ఎరువులు మరియు సస్యరక్షణ చర్యల యాజమాన్యం లాంటి విలువైన సమాచారమునులరైతులకు అందించారు.అనంతరం పక్క గ్రామం సింగాటం లోని రైతు నక్కలబోయిన రాజు నాటు వేస్తున్న "చార్మీ" పంట పొలమును సందర్శించారు.ఈ కార్యక్రమంలో కంపనీ ప్రతినిధులు క్రిషన్ చౌదరి,గంగారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఈ నెల 17న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు... దర్యాప్తు ముమ్మరం చేసి... నాలుగు రోజుల పాటు పోలీసులు వివిధ రకాల సామాజిక మాధ్యమాలతో...సిసి ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో జనగామ ఎసిపి పండరి నితిన్ చేతన్, నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్సై ఎస్.కె హమీద్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో... ఉమా సాగర్ కు చెందిన పునుగుల బండి వ్యాపారం నడుస్తున్న సమయంలో వాళ్ళ అమ్మ ని చూసుకుంటూ హత్యకు గురైన మతిస్థిమితం లేని వ్యక్తి రాజిరెడ్డి తరచూ తిట్టేవాడని, ఏలాగైనా అతన్ని హతమార్చాలని ఉద్దేశంతో నిందితుడు మరొక వ్యక్తి... కోరుబోతుల అరుణ్ తో ప్రణాళికా రూపొందించుకున్నారు. వీరికి మరొక ఇద్దరు వ్యక్తులు కోయబోతుల రాజు, తంగిళ్ళపల్లి విజయ్ లు సహకరించినట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన సిమెంట్ ఇటుక, పోలీసులకు చిక్కకుండా ఓ చెరువులో వేశారు. ఆ సమయంలో ధరించిన దుస్తులను మంటలో కాల్చిన అనవాళ్లతో పాటు నిందితుల వద్ద ఒక స్కూటీ ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నలుగురి నిందితులను అదుపులోకి తీసుకొని... కోర్ట్ లో హాజరు పరిచి, రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ హత్య కేసులో ఎంతో చురుకుగా..చాకచక్యంగా... వ్యవహరించిన.... నర్మెట సీఐ అబ్బయ్య స్థానిక ఎస్సై ఎస్.కె హమీద్ పోలీస్ సిబ్బందిని జనగామ ఏసిపి అభినందించారు.



# గోపాల్ నగర్ లో ప్రజల రేషన్‌కార్డుల కల నెరవేరింది

## రేషన్ కార్డులు పంపిణీ కాంగ్రెస్ పార్టీ గోపాల్ నగర్ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాని రేషన్ కార్డులు, కాం గ్రెస్ ప్రభుత్వంలో అందజేసి పేదల కల నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గోపాల్ నగర్ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ అన్నారు.గోపాల్ నగర్ గ్రామంలో మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారుల కు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నింటికీ మూలమైన రేషన్‌కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని నమ్మించి మోసం చేసిన గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్కరేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 5.60లక్షల నూతన రేషన్‌కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పర్వతం యాదగిరి, పస్తం పోచయ్య, వల్లాల సత్యనారాయణ, వద్దిఎల్లయ్య, చింతలకర్ణాకర్,నాగభూషణం,గంగరబోయిన మహేందర్, సిరిపాటి రామదాస్, నీల జంపయ్య, నీల నవీన్, కళ్యాణం రామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 5 రూపాయల 50 పైసలకు ఇటుక సరఫరా...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు ఇటుక బట్టీల యాజమానులు నిర్ణయించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటుక బట్టీల యాజమాను లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల నుంచి తక్కువ ధరకు ఇటుక సరఫరా చేయాలని వారిని ఒప్పించడం జరిగింది. మొదటి విడత కింద పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయగా ఇప్పటివరకు 6 వేల 18 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, 3 వేల 847 గృహాలకు మార్కింగ్ చేసి బేస్మెంట్ పనులు జరుగుతున్నాయని అన్నారు.ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 12,000 ఇటుకల అవసరం అవుతాయని, ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల యాజమాన్యుల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాల్లోని లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి, సుల్తానాబాద్ ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు సుల్తానాబాద్ మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి సరఫరా అవుతుందని అన్నారు. ధర్మారం మండలంలోని ఇటుక బట్టీలు ధర్మారం మండలానికి, రామగిరి , రామగుండం మండలాల్లో తయారు అయ్యే ఇటుక బట్టీల నుంచి రామగిరి మంథని ముత్తారం మంథని మండలాలకు ఇటుకల సరఫరా అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అవసరమైన ఇటుకలను ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా ఒకేసారి లిఫ్ట్ చేయుటకు వాహన సంఖ్య తో పర్మిట్ లెటర్ ఎంపీడీవో ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను పూర్తి స్థాయిలో త్వరగా నిర్మించుకోవాలని, ఈ ప్రక్రియను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, పిడి హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ్ శ్రీ తో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పారిశుధ్య నిర్వహణ చాలా కీలకమని అన్నారు . గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి రోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. రోడ్ల పై చెత్త రెగ్యులర్ గా క్లీన్ చేయాలని, ప్లాస్టిక్ వాడకుండా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, నీరు నిల్వ ఉంటే వచ్చే దోమలు, వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అధికంగా నీరు నిల్వ ఉండే డ్రైనేజీలు, ఇతర గుంతలలో పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. డ్రైనేజీ లలో చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుందని, ప్రజలు డ్రైనేజీలలో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. నీటి కాలువల కట్టమీద పేరుకుపోయే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, అక్కడ చెత్త వేయరాదు అనే బోర్డు లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో ఉండే విద్యా సంస్థల్లో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థల అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టడంలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.జిల్లాలో డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదైన మనకు సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహణ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. డెంగ్యూ, మల్లేరియా చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులతో బాధపడే వారికి అవసరమైన చికిత్స సకాలంలో అందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.